# డాక్టర్స్ డైలమా

"ఈ పెట్టె తమరిదేనా, బాబూ?" హెయిలీ నవల 'ఫైనల్ డయాగ్నోసిస్' లోంచి తల పైకెత్తి చూశాను. ఖాదీ పంచ, సిల్కు చొక్కా, పైన కండువా, వేళ్లకు పొళ్ల ఉంగరాలూ - నల్లటి రిస్ట్‌కి గోల్డ్ ప్లేటెడ్ గడియారం. మోతుబరి రైతులా ఉన్నాడు. లాయరు దగ్గరకు కేసులు తీసుకువచ్చే టౌట్ జ్ఞాపకం వచ్చాడు అతన్ని చూడగానే.

"అవును, కూర్చుంటారా?" పెట్టె పక్కకు తీశాను. 'మరి కాస్సేపటికి ఎందుకు కూర్చోమన్నానా' అని విచారించక తప్పలేదు.

"తవరిదే ఊరు బాబూ?"

"విశాఖపట్నం."

"డాక్టరు గారింటికి వచ్చినట్టున్నారు."

ఇతను కరుణ ఇంట్లో నన్ను చూశాడన్నమాట.

రైలులో ఇలా ప్రారంభించి పుట్టుపూర్వోత్తరాలు అడిగేవారంటే మొదట్లో నాకు అంత చిరాకు ఉండేది కాదు. కుశల ప్రశ్నల స్థాయి దాటి కుటుంబం గురించి, తల్లిదండ్రుల గురించి, తరువాత భార్యాబిడ్డల గురించీ, అలా అలా చివరకు ఆపరేషన్ చేయించుకున్నారా అని అడుగుతారు కొందరు. ఇందులో తప్పులేదనే అనుకున్నా, ఒక్కోసారి ముఖ్యంగా ఇలాంటి పుస్తకంలో లీనమై చదువుతున్నప్పుడు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పడం కష్టమైన పనే.

"ఊఁ" పుస్తకంలో మునిగి పోవాలనుకున్నాను.

పేజీ తిప్పుతూ ఉంటే అదే అదుననుకున్నట్టున్నాడు సిల్కులాల్చీ వ్యక్తి మరో ప్రశ్న. "మీరు కాపురం విశాఖపట్నమేనా?"

"ఆఁ?"

"డాక్టరుగారు మీకు బంధువులా?"

"ఆఁ?"

"కరుణాకరరావుగారు మీకు బంధువులా?"

"అంతకంటె ఎక్కువే!"

"కలసి చదువుకున్నారు కాబోలు?" వాక్యం చివర ప్రశ్నార్థకం వినిపించింది.

"ఆఁ"

"అంటే తమరూ విశాఖపట్నంలోనే చదివారన్నమాట!"

"ఆఁ."

పుస్తకం చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంది. సాఫుగా సిమెంటు రోడ్డు మీద కొత్తకారులా సాగిపోతోంది కథనం. పుస్తకం చదువుతూనే సిగరెట్టు తీసి నోట్లో పెట్టుకున్నాను.

"ఇదిగో బాబూ, అగ్గిపెట్టె." పుల్లకొట్టి అందించాడు, నేను అగ్గిపెట్టె కోసం తడుముకోవడం గమనించిన సిల్కులాల్చీ.

"థాంక్యూ!"

"అయితే బాబూ, తమరూ డాక్టరుగారేనా?"

"ఆఁ అయినా ..." అతనికి ఎలా చెప్పాలో తెలియక తికమక పడుతుంటే మళ్లీ ప్రారంభించేసాడు.

"బాబ్బాబూ, ఒక్కసారి నామాట విందురూ! ఒకరిద్దరి నడిగితే మరీ మంచిది. ఏమిటో బాబూ, ఉండి ఉండి చుట్టూ ప్రపంచం తిరిగి పోతున్నట్టు అనిపిస్తుంది. జబ్బేమిటో తెలియదు. దబ్బున పడి పోతాను. ఒళ్ళంతా చెమటలు. కరుణ బాబు - పెద్ద జబ్బేమీ లేదు, పది రోజులలో బాగు చేస్తానన్నారు. అయినా, మా ఇంటేది ఊరుకోలేదు. వైజాగ్ వెళ్లి చూపించుకోమంది. కరుణ బాబు దగ్గరకు వస్తే పెద్ద డాక్టరుగారి పేరు రాసి ఇచ్చారు. మీరూ ఉన్నారు కదూ, బాబూ,

అప్పుడు అక్కడే!'' నేను ఊరు వదలడమంటూ పడితే రాత్రి నిద్ర పోయే వరకూ నేనూ, కరుణ కలిసి ఉండడం చిన్నప్పటి నుంచి అలవాటు. ఆస్పత్రిలో వాడి కుర్చీ కెదురుగా కుర్చీ వేసుకుని గంటల కొద్దీ చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చిన రోగుల్ని చూస్తూ వాడు వేస్తూన్న ప్రశ్నలూ, నా కోసం చేస్తున్న కామెంటరీ వినడం నాకు చాలా సరదా. నేనక్కడ కూచోని ఉండగా వచ్చేడేమో నాకు మాత్రం జ్ఞాపకం లేదు.

నాకూ ప్రశ్న వేయాలనిపించింది.

"అసలు మీకు ఒంట్లో ఇబ్బంది ఏమిటి?" పుస్తకం మూసేశాను.

"అలా అడిగారు బాబూ, సంతోషం. అసలు డాక్టర్లకు తీరిక దొరకదు. ఎప్పుడూ ఏదో గొడవా, పరుగులూ. ఓ రోగిని పరీక్షిస్తూనే, మరొకరికి ఏమందు ఎలా వాడాలో చెబుతూ, మరొక పేషెంటు నోట్లో థర్మామీటరు గుచ్చేస్తూ ఉంటారు."

నవలలోకే పోదామనుకున్నా. అయినా, సిల్కులాల్చీ నన్ను పుస్తకం తియ్యనివ్వలేదు.

"బాబ్బాబూ! పుస్తకం తియ్యకండి. ఈ వేళ అసలు నేనీ పెట్టెలో ఎక్కడం నా అదృష్టం. ఇంతసేపు మీతో మాట్లాడగలగడం మీ మంచితనం. పెట్టె చూడగానే అనుకున్నాను. పేరు చూశాక అనుమాన నివృత్తి అయిపోయింది. అయితే బాబూ, వైజాగ్‌లో బాగు చేస్తారంటారా?''

"అసలు మీకేమయింది?''

"ఉండి ఉండి దబ్బున పడిపోతాను. చెమటలు. కాళ్లు చేతులు చల్లగా అయిపోతాయి."

"మరి కరుణ పరీక్ష చెయ్యలేదా?"

"చేశారు బాబూ! పెద్ద జబ్బేమీ లేదన్నారు. నాకు అనుమానం తీరక టౌన్ వెళ్లి ఫొటో తీయించుకున్నాను. అన్ని తనిఖీలు చేశారు. ఎక్స్‌రే తీసుకున్నారు జబ్బు కనిపించలేదన్నారు.

ఇదేదో వింత కేసులా ఉంది అనుకుని మళ్లీ అడిగాను.

"మరి తనిఖీ చేయించుకోమని ఎవరు చెప్పారు?"

"నేనే చేయించుకున్నా, కరుణ బాబుతో చెప్పకుండానే. చేయించుకున్న తరువాత చెప్పాను. పెద్ద డాక్టరు పేరు చెప్పమని అడిగాను. వైజాగ్ మరేదో పనిమీద వెళుతున్నానని అబద్ధం కూడా ఆడాను. ఏకళనున్నారో - మాటాడకుండా చీటీ మీద పేరు రాసి ఇచ్చారు." కాగితం తీసి చూపించాడు. 'డాక్టర్ సూర్యనారాయణ' అని వ్రాసి ఉంది. ఆయన అడ్రెస్సూ ఉంది.

కరుణ కేవలం పేరు మాత్రమే ఎందుకు రాశాడు చెప్మా అని ఆలోచించాను. నిజంగా కరుణకి వ్యాధి నిర్ణయం విషయంలో అనుమానం వస్తే ఉత్తరం వ్రాసి ఇచ్చును కదా, పేరొక్కటే ఎందుకు ఇచ్చాడు?

"బాబూ! వీరిని మీకు తెలుసా?" మడిచి జేబులో పెట్టుకున్న కాగితం వేపు చూపిస్తూ అడిగాడు.

"తెలియకేం? చేతికి రబ్బరు లాంటిది కట్టి, తిత్తినొక్కి మీటర్ చూశారా?"

"బ్లడ్ ప్రెషర్ నార్మల్‌గా ఉందని చెప్పారు."

సిల్కు లాల్చీని అండర్ ఎస్టిమేట్ చేశానని నాలుక కరుచుకున్నాడు.

బ్లడ్ ప్రెషర్ నార్మల్‌గా ఉంటే ఎందుకు పడిపోతున్నారూ? చటుక్కున ఓ ఆలోచన తట్టింది.

"ఏదీ ఆచీటీ?."

తీసి ఇచ్చాను. జేబులో బాల్ పాయింటు పెన్ను తీసి, ఆ వెనకనే నాలుగు మాటలు వ్రాసి ఇచ్చాను.

"ఇది తీసుకెళ్లి ఆ సూర్యనారాయణగారికివ్వండి."

"తెలియక అడుగుతాను బాబూ, ఆయన మీలాగే చనువుగా మాటాడతారా?"

"మాటాడకేం? మాటాడతారు!"

"అదికాదు బాబూ, నా ఉద్దేశ్యం. ఫీజు ...?"

"కరుణ చెప్పలేదా?"

"నేను అడగడానికి మొగమాట పడ్డాను."

"సరే, ఆయననే అడుగు, తనిఖీ చేయించుకున్నాక."

"అలా కాదు, బాబూ! ముందే ఓ వంద కాగితం పెట్టేస్తే మంచిదని విన్నాను." అన్ని ఆరాలు తీసే బయలు దేరాడన్నమాట.

"సరే! నీ ఇష్టం."

"బాబూ! మీరు కూడా ఓమాటు దయచేసి ..."

"అబ్బే, మరేం అవసరం లేదు. ఆయనే అన్నీ చూసుకుంటారు. మరేం ఫరవాలేదు."

రైలు విజయనగరంలో ఆగగానే అతను దిగి వెళ్లాడు. కాఫీ కోసం అనుకున్నాను. మళ్లీ రాలేదు.

నాకు పుస్తకంలోకి మనసు వెళ్ల లేదు. కరుణ స్పెషలిస్టు దగ్గరికి ఇతన్ని ఎందుకు పంపుతున్నట్టు? బహుశః వైజాగ్ వెళ్లి చూపించుకుని ఆర్భాటం చేస్తేకాని ఈ సిల్కు లాల్చీకి నమ్మకం కుదరదేమో? వంద రూపాయలిస్తే ఒకలాగ, వాళ్ల ఊర్లోనే ఉన్న 'చిన్న' డాక్టరు చూస్తే మరొక లాగ వ్యాధి నిర్ణయం చేస్తారని అతని అనుమానమేమో! అందుకే కరుణ స్పెషలిస్ట్ పేరు వ్రాసిచ్చి ఉంటాడు.

కాని, మరి నాడయగ్నోసిస్ కరెక్ట్ అవునో, కాదో! నే చేసిన సూచనకు ఆయన ఎలా రియాక్టయ్యాడో తెలుసుకోవాలని పించింది.

శనివారం కోసం ఆగాను.

క్లబులో సూర్యనారాయణగారు టెన్నిస్‌కు వచ్చినా, శనివారం మాత్రం కొంత సేపు మా టేబుల్ దగ్గర రమ్మీ ఆడడం అలవాటు. అతని కంపెనీ కోసం ప్రత్యేక శనివారాలు ఫైవ్ ఎండ్ టెన్ మానేసి

వన్ ఎండ్ టు వేస్తుంటాం అంత కంటె ఎక్కువ స్టేక్ ఆడడం అతని ప్రిన్సిపుల్‌కి విరుద్ధం రోజూ కంటె ఓపది నిమిషాల ముందే టేబుల్ వద్దకు వెళ్లాను. అతను వేళకు సరిగ్గా వచ్చారు. అప్పటికే కొంత మంది ఆడుతున్నారు ఆ టేబిల్ దగ్గర.

"హలో, డాక్టర్ మూర్తి! యు ఆర్ ఎర్లీ టుడే"! పలకరిస్తూ వచ్చారు

"ఈవెనింగ్, డాక్టర్!" అన్నాను.

"డాక్టర్‌గారు వచ్చారు. రండి, కట్ ఫర్ సీట్స్" అన్నారు టెక్నికాలిటీస్ పాటించే లాయరు సుదర్శనం గారు.

షఫ్లింగ్ సూర్యనారాయణగారికి వచ్చింది. చేతివరస నాకొచ్చింది. ముక్కలు చక చకా పంచేసి, "గుడ్ లక్, డాక్టర్" అన్నారు. ఆయన నన్ను 'డాక్టర్' అన్నప్పుడల్లా ఎత్తిపొడుపులా ఫీలయ్యేవాణ్ణి డాక్టర్ అంటే వైద్యుడేకాని, ప్రతి పిహెచ్‌డి డాక్టరేనా అనే ధ్వని ఆయన పిలుపులో ధ్వనించినట్టు అనిపించేది నాకు.

మూడు రౌండ్లు తిరిగినా నా పేక బతకలేదు. సూర్యనారాయణ గారు అడిగారు. "వెల్ యంగ్ మాన్, వాట్ ఈజ్ ఆన్ యువర్ మైండ్?"

ముప్ఫై ఏళ్ల వృత్తి నిర్వాహణలో సంతరించుకున్న తార్కిక శక్తితో అన్యమనస్కంగా ఆడుతున్నావని గ్రహించారు.

నవ్వేసి ఊరుకున్నాను. వరుసగా రెండాటలు ఫస్ట్‌డ్రాప్ చేశేసాను.

తరువాత ఆట నాకు డీల్ షో పడింది.

"గుడ్ షాట్!" నేనేదో పెద్ద పులిని ఒక్క తూటాతో కాల్చేసినట్టూ, ఓవర్ హెడ్ షాట్ కొట్టేసినట్టూ నన్ను శ్లాఘించారు ఆయన.

"ఈ రెండుతో లేచిపోదాం" అన్నాను.

"ఓ ఎస్, సర్వదా లేకపోతే ఆట దగ్గర కూచో కూడదు." ఓ సుభాషితం పారేశారు సూర్యనారాయణగారు.

"మాటాడకేం? మాటాడతారు!"

"అదికాదు బాబూ, నా ఉద్దేశ్యం. ఫీజు ...?"

"కరుణ చెప్పలేదా?"

"నేను అడగడానికి మొగమాట పడ్డాను."

"సరే, ఆయననే అడుగు, తనిఖీ చేయించుకున్నాక."

"అలా కాదు, బాబూ! ముందే ఓ వంద కాగితం పెట్టేస్తే మంచి దని విన్నాను." అన్ని ఆరాలు తీసే బయలు దేరాడన్నమాట.

"సరే! నీ ఇష్టం."

"బాబూ! మీరు కూడా ఓమాటు దయచేసి ..."

"అబ్బే, మరేం అవసరం లేదు. ఆయనే అన్నీ చూసుకుంటారు. మరేం ఫరవాలేదు."

రైలు విజయనగరంలో ఆగగానే అతను దిగి వెళ్లాడు. కాఫీ కోసం అనుకున్నాను. మళ్లీ రాలేదు.

నాకు పుస్తకంలోకి మనసు వెళ్ల లేదు. కరుణ స్పెషలిస్టు దగ్గరికి ఇతన్ని ఎందుకు పంపుతున్నట్టు? బహుశః వైజాగ్ వెళ్లి చూపించుకుని ఆర్భాటం చేస్తేకాని ఈ సిల్కు లాల్చీకి నమ్మకం కుదరదేమో? వంద రూపాయలిస్తే ఒకలాగ, వాళ్ల ఊర్లోనే ఉన్న 'చిన్న' డాక్టరు చూస్తే మరొకలాగ వ్యాధి నిర్ణయం చేస్తారని అతని అనుమానమేమో! అందుకే కరుణ స్పెషలిస్ట్ పేరు వ్రాసిచ్చి ఉంటాడు.

కాని, మరి నాడయగ్నోసిస్ కరెక్ట్ అవునో, కాదో! నే చేసిన సూచనకు ఆయన ఎలా రియాక్టయ్యాడో తెలుసుకోవాలని పించింది.

శనివారం కోసం ఆగాను.

క్లబులో సూర్యనారాయణగారు టెన్నిస్‌కు వచ్చినా, శనివారం మాత్రం కొంత సేపు మా టేబుల్ దగ్గర రమ్మీ ఆడడం అలవాటు. అతని కంపెనీ కోసం ప్రత్యేక శనివారాలు ఫైవ్ ఎండ్ టెన్ మానేసి

విన్ ఎండ్ టు వేస్తుంటాం అంత కంటె ఎక్కువ స్టేక్ ఆడడం అతని ప్రిన్సిపుల్‌కి విరుద్ధం రోజూ కంటె ఓపది నిమిషాల ముందే టేబుల్ వద్దకు వెళ్లాను. అతను వేళకు సరిగ్గా వచ్చారు. అప్పటికే కొంత మంది ఆడుతున్నారు ఆ టేబిల్ దగ్గర.

"హాలో, డాక్టర్ మూర్తి! యు ఆర్ ఎర్లీ టుడే"! పలకరిస్తూ వచ్చారు

"ఈవెనింగ్, డాక్టర్!" అన్నాను.

"డాక్టర్‌గారు వచ్చారు. రండి, కట్ ఫర్ సీట్స్" అన్నారు టెక్నికాలిటీస్ పాటించే లాయరు సుదర్శనం గారు.

షఫ్‌లింగ్ సూర్యనారాయణగారికి వచ్చింది. చేతివరస నాకొచ్చింది. ముక్కలు చక చకా పంచేసి, "గుడ్ లక్, డాక్టర్" అన్నారు. ఆయన నన్ను 'డాక్టర్' అన్నప్పుడల్లా ఎత్తిపొడుపులా ఫీలయ్యేవాణ్ణి డాక్టర్ అంటే వైద్యుడే కాని, ప్రతి పిహెచ్‌డి డాక్టరేనా అనే ధ్వని ఆయన పిలుపులో ధ్వనించినట్టు అనిపించేది నాకు.

మూడు రౌండ్లు తిరిగినా నా పేక బతక లేదు. సూర్యనారాయణ గారు అడిగారు. "వెల్ యంగ్ మాన్, వాట్ ఈజ్ ఆన్ యువర్ మైండ్?"

ముప్ఫై ఏళ్ల వృత్తి నిర్వాహణలో సంతరించుకున్న తార్కిక శక్తితో అన్యమనస్కంగా ఆడుతున్నావని గ్రహించారు.

నవ్వేసి ఊరుకున్నాను. వరుసగా రెండాటలు ఫస్ట్‌డ్రాప్ చేశేసాను.

తరువాత ఆట నాకు డీల్ షో పడింది.

"గుడ్ షాట్!" నేనేదో పెద్ద పులిని ఒక్క తూటాతో కాల్చేసి నట్టూ, ఓవర్ హెడ్ షాట్ కొట్టేసి నట్టూ నన్ను శ్లాఘించారు ఆయన.

"ఈ రెండుతో లేచిపోదాం" అన్నాను.

"ఓ ఎస్, సరదా లేకపోతే ఆట దగ్గర కూచో కూడదు." ఓ సుభాషితం పారేశారు సూర్యనారాయణగారు.

ఎనిమిదవుతుండగా లేచాం.

నా స్కూటర్ తీసుకుని సూర్యనారాయణగారు కారు స్టార్ట్ చెయ్య బోతుండగా – "డాక్టర్ గారూ!" అని పిలిచాను.

"వాట్, యంగ్ మాన్!' కార్లో చిన్న దీపం వెలిగించారు ఆయన.

"మీ దగ్గరకు మొన్నటి నుండి వద్దామనే అనుకుంటున్నాను. శనివారం కోసం చాలా కష్టంతో ఆగాను."

"నా దగ్గర మొహమాట మెందుకోయ్? వాట్ ఈజ్ ది మేటర్?"

"పార్వతీపురం నుండి మొన్న మంగళవారం ..."

"అవునవును. కరుణ పేషెంటట, ఒకతను వచ్చాడు. బొత్తిగా బద్ధకస్థులై పోతున్నారోయ్ జనరల్ ప్రాక్టీషనర్స్! కాస్త ఓపికగా చూస్తే సరిపోయే కేసు కూడా స్పెషలిస్టుకి రిఫర్ చేస్తున్నారు. అంత బిజీ అయిపోయి ..."

ఆయనను ఆపి అసిల్కు లాల్చీ విశాఖపట్నం రావడానికి కారణం కరుణ కాదని చెప్పాలనుకొని ఆయనను ఆపుచేసే మార్గం కోసం వెతికాను.

"ఆ చీటీ వెనకాల –"

"ఆఁ ఆఁ, అదీచూశా. అదే నేచెప్పబోతున్నది. రైలులో ఎవరో మరో డాక్టర్, కరుణ స్నేహితుడేనట – అతనికి చూపించాడట ఆ కాగితం. అతనెవరో రియల్లీ క్లెవర్ ఫెలో. కామన్ సెన్స్ ఉపయోగించి అతను చెప్పిన లక్షణాలను బట్టి పరీక్ష చెయ్యకుండానే హార్ట్ డిసీజ్ ఎలిమినేట్ చేశాను. అతను ఇంతకీ ఆరోగ్యంగానే కనబడుతున్నాడు. టెస్ట్‌లన్నీ చేయించుకున్నట్లు చెప్పనే చెప్పాడు. నాలుగు మాటలు వెనకారాశాడు. "వాక్స్ ఇన్ ది లేబిరింథ్" అని. నే చూసినది దానికోసమే – చదువు కున్న వాడివని చెప్తున్నాను. మనిషి హఠాత్తుగా పడిపోయి చెమటలు

పట్టినంత మాత్రాన గుండె పోటనే అనుకోనవసరం లేదు. చాలా మంది ముందు కీడే ఎంచుతారు. కాని, లేబిరింథ్‌కీ, శరీరం ఈక్విలిబ్రియంకి సంబంధం ఉంది. చెవిలో వ్యాధివల్ల గులిమి పేరుకుపోయి తలతిరుగుడు, పడిపోవడం రావచ్చు. భయంవల్ల శరీరం చెమటలు పట్టవచ్చు. కరుణ నా స్టూడెంట్. ఇంకాస్త తీరికగా ఆలోచిస్తే అతను తెలుసుకోలేకపోడు. ఏం చేస్తాం బిజీ ప్రాక్టీస్!"

నిజంగా చిక్కులో పడ్డాను. కాగితం మీద వ్రాసింది నేనని చెప్పుకోవడమా, వద్దా? చెబితే కరుణ మీద ఆయన ఇంప్రెషన్ ఇంకా పోతుంది. మెడిసన్‌లో డిగ్రీలేని నేను అలా వ్రాయడానికి చొరవ తీసుకున్నందుకు నామీద ఆయన విరుచుకుపడితే? పోనీ, కరుణ ఎగ్జామిన్ చేసి అదే నిర్ణయానికి వచ్చి ఉంటాడనీ, అతని మాట ఆ సిల్కు లాల్చీ ఆసామీ వినలేదనీ ఉన్నమాటను చెబితే? ఇదంతా విన్నాక పేషెంట్‌లో కాన్ఫిడెన్స్ ఇన్‌స్పైర్ చేసి, వారికి ఊరట కలిగించడం తమ బాధ్యత అన్న విషయం డాక్టర్లు పూర్తిగా విస్మరిస్తున్నారని ఆయన లెక్చరందుకుంటే?

కొంచెం ధైర్యం తెచ్చుకున్నాను.

"అది సరే, డాక్టర్! చీటీ వెనకాల సూచన ఎవరు వ్రాసినా, కరుణ మాత్రం మాట వరసగా నాకో మాట చెప్పాడు. పేషెంట్లకు స్పెషలిస్టుల మీద ఉన్న నమ్మకం, మరోలా అనుకోకండి, వారికిచ్చే పెద్ద మొత్తం ఫీజువల్ల కావచ్చు, మామూలు డాక్టర్ల మీద ఉండదు. ఈరకమైన పిచ్చికి, చిన్న పామైనా పెద్ద కర్రతో కొట్టాలనే మనస్తత్వం కూడా కారణం కావచ్చు. ఏది ఏమైనా కరుణ మీతో చెప్పమన్నాడు (ఘోరమైన అబద్ధం ఆడేశాను), తను ఇచ్చే మందు మీద నమ్మకం లేక స్పెషలిస్ట్ పిచ్చి ఉన్న పేషెంట్‌కు కాస్త డబ్బు వదిలిద్దామని మీ పేరు రాశానని. ఇంక ఫీజు మొత్తం కాస్త ఎక్కువ చెయ్యడానికి ఓ విధంగా నేనూ దోహదం చేశాననుకోండి."

మళ్లీ తమాయించుకున్నాను. అసలు విషయం ఆయన గ్రహించి లేరనుకున్నాను.

ఇగ్నిషన్ కీ తిప్పుతూ అడిగారు : "అయితే, వెనక రాసింది నువ్వన్నమాట! భేష్! డాక్టర్లు కాస్త హార్స్‌సెన్స్ ఉపయోగిస్తూ ఉండాలని గుర్తుచేశావు. కాని, నీకు ..."

ఆయన అడగబోయే ప్రశ్న నాకు అర్థమయిపోయింది.

సిగ్గుతో ముఖం వేడెక్కుతుండగా అన్నాను : "పుస్తకాలు ..." వాక్యం పూర్తిచెయ్యకుండానే స్కూటర్ స్టార్ట్ చేశాను. మరి కరుణకు ఉత్తరం రాయడమా, మానడమా? వ్రాస్తే ఏమని వ్రాయాలి? నా డయాగ్నోసెస్ రైటు అయిందని వ్రాస్తే సూర్యనారాయణరావుగారు వాడిని అకారణంగా మందలించారని వ్రాయాలి కదా?

నే చదువుకోవడానికి అవకాశం లేక పోయిన చదువును తీరికగా చదువుకుంటున్నానని సూర్యనారాయణగారికి తెలుపుదు చేయకుండా మాత్రం ఉండలేక పోయాను.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 7-5-75 లో ప్రచురితమైనది.